
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 295 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 11 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 295 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 11 September 2024 PAGES : 8 PRICE : 5/-

## రాష్ట్రంలో అయిదు రోజుల పాటు ఇంటర్నెట్ బంద్

- ఇంటర్నెట్ సేవలు తిరిగి 16వ తేదీన పునరిద్ధరిస్తామని ఆ దేశాల్లో స్పష్టం
- మణిపూర్ ప్రాదేశికతతోపాటు పరిపాలన సమగ్రతను కాపాడాలంటూ నినాదాలు
- డీజీపీతోపాటు రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుని తొలగించాలని డిమాండ్ చేస్తూ.. నిరసనకారుల ఆందోళన
- దాదాపు 16 నెలల క్రితం మణిపూర్‌లో రెండు తెగల మధ్య ఘర్షణ



## క్లీనర్, గ్రీనర్ మొబిలిటీపై ఫోకస్

- భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపు
- ఈ రంగం అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలి
- 2070 నాటికి కార్బన్ రహిత మొబిలిటీకి చేరుకోవాలనే లక్ష్యం సాకారం కావాలంటే ఆటోమొబైల్ రంగంలో వినూత్న ప్రక్రియలను ప్రవేశపెట్టడం కీలకం
- భారత ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చర్ సొసైటీ 64వ వార్షిక సదస్సులో ప్రధాని





### చంద్రబాబు ఢిల్లీ వెళ్లి

# సాయం తేవాలి

- కాదంటే బీజేపీ నుంచి బయటకు రావాలి
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- బుడమేరు ముంపుతో ఏడు లక్షల మంది ప్రభావితం అయ్యారు
- 50 మంది వరదలతో ప్రాణాలు కోల్పోయారు
- అపారమైన ఆస్తి నష్టంతో ప్రజలు దెబ్బతిన్నారు.

విజయవాడ

ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మోసం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లి సాయం తేవాలని.. కాదంటే బీజేపీ నుంచి బయటకు రావాలని సూచించారు. విజయవాడలోని పాత రాజరాజేశ్వరి పేటలో మంగళవారం) వరద ప్రభావిత ప్రాంతాల్లో షర్మిల పర్యటించారు. బాధితులను పరామర్శించి అండగా ఉంటానని షర్మిల ధైర్యం చెప్పారు. వరద బాధితులను పరామర్శించి, వస్త్రాలను షర్మిల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... విజయవాడలో వరద. బీభత్సం అందరం చూశామని - మిగతా3లో

# ప్రకాశం బ్యారేజీపై కుట్రలు

- జగన్ చేసిన జాతి ద్రోహం ఫలితమే ముంపునకు కారణం
- ఓ దుర్మార్గుడు నిర్లక్ష్యం ఎంతమంది పాలిట శాపమో బుడమేరు ఉగ్రరూపమే ఓ పాఠం
- వరదలపై 10రోజుల పాటు అహర్నిశలూ శ్రమించి ఓ పెద్ద యుద్ధమే చూశా
- నగరం వైపు పడిన 3 గండ్లను వైసీపీ ప్రభుత్వం ఎందుకు పూడ్చలేదు
- రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే సహించం..
- వైసీపీ నాయకులకు చంద్రబాబు హెచ్చరిక
- నేరగాళ్లకు సమాజంలో స్థానం లేదు
- వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
- ఐదేళ్లలో వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేశారు
- ఇప్పటికైనా వైసీపీ ప్రజాక్షేత్రంలోకి వచ్చి సేవలందించాలని
- వైసీపీ ప్రజలపై కక్ష తీర్చుకోవాలన్నట్టు వ్యవహరిస్తోందని విమర్శలు

బెజవాడ



అమరావతి

ఏపీలో వైసీపీ నాయకులు రాజకీయ ముసుగులో అరాచకాలకు, నేరాలకు పాల్పడుతున్నారని, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. నేరగాళ్లకు సమాజంలో స్థానం లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విజయవాడలోని బుడమేరు వాగుకు పూడ్చివేసిన గండ్ల ప్రాంతాన్ని మంత్రి రామానాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీలోకి ముప్పై టన్నుల భారీ బోట్లను వదలిపెట్టి డ్యాం గేట్లను ధ్వంసం చేసి ప్రజలు జలసమాధి అయ్యేలా కుట్రలు పన్నారని ఆరోపించారు. విజయవాడ ప్రాంత ప్రజలకు వైసీపీ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని అన్నారు. మనుషుల్లా ప్రవర్తించడం లేదని విమర్శించారు. ప్రజలపై విద్వేషంతో మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేసిన జాతి ద్రోహం ఫలితమే బెజవాడ ముంపునకు కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. వరదలపై 10రోజుల పాటు అహర్నిశలూ శ్రమించి ఓ పెద్ద యుద్ధమే చూశానని అన్నారు. ఓ దుర్మార్గుడు నిర్లక్ష్యం ఎంతమంది పాలిట శాపమో బుడమేరు ఉగ్రరూపమే ఓ పాఠమని ఆరోపించారు. బుడమేరులో ఈరోజు(మంగళవారం) సీఎం చంద్రబాబు సందర్శించారు. ఐదేళ్ల దుర్మార్గమైన పాలన కారణంగా - మిగతా3లో



## జగన్ మోహన్ రెడ్డిపై దేశద్రోహం కేసు పెట్టాలి

- ఏపీలో విధ్వంసం సృష్టించడానికి బోట్లతో జగన్ కుట్ర : హోంమంత్రి వంగలపూడి అనిత
- కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా సహాయం అందిస్తోంది
- జగన్ రెండుసార్లు బయటికి వచ్చి తమ ప్రభుత్వంపై బురదజల్లి వెళ్లిపోయారు

## ప్రజలు జలసమాధి

# అయ్యేలా జగన్ కుట్ర

- ప్రకాశం బ్యారేజిని కూల్చి లక్ష మందికి పైగా ప్రజలను చంపాలనేదే జగన్ లక్ష్యం: నారా లోకేశ్
- ఇటీవల ప్రకాశం బ్యారేజి గేట్లను ఢీకొట్టిన బోట్లు
- గతంలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోవడానికి కారణమయ్యారన్న లోకేశ్
- ఇప్పుడు మరో కుట్ర పన్నారని వెల్లడి
- ప్లాన్ జగన్ ది... అమలు చేసింది తలశిల, నందిగం అని వివరణ

అమరావతి

ఏపీ మంత్రి నారా లోకేష్ వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది ప్రజలు జలసమాధి అయ్యేలా ప్లాన్ ప్రకారం ప్రకాశం బ్యారేజి కూల్చివేతకు కుట్ర పన్నారని మంత్రి లోకేష్ ఎక్స్ వేదిక ద్వారా మండి పడ్డారు. అధికారంలో ఉండగా జగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి 50 మందిని చంపేసి, 5 ఊర్లు నామరూపాలు లేకుండా చేశారని ఆరోపించారు. ఇదే ప్లాన్ ప్రకారం ఇనుప పడవలతో ప్రకాశం బ్యారేజి ఢీకొని కూల్చేసి, విజయవాడతో పాటు పదుల సంఖ్యలో లంక గ్రామాలు నామ రూపాలు లేకుండా చేసి, లక్షలాది - మిగతా3లో






# పల్నాడులో మళ్లీ ఉద్రిక్తత

- వైసీపీ నేతల కాన్వాయ్‌పై టీడీపీ కేడర్ దాడి
- 14వ మైలు దగ్గర ఘటన
- వరద ముంపు గ్రామాల పరిశీలనకు వెళ్లిన పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు
- ఉద్రిక్తత నేపథ్యంలో గుంటూరుకు వెళ్లిపోయిన నంబూరు శంకర్రావు

## రాజ్యసభలోనూ...

# ఇక టీడీపీ

- సార్వత్రిక ఎన్నికల్లో నాలుగు లోక్ సభ సీట్లు మాత్రమే ఆ పార్టీకి దక్కాయి.
- రాజ్యసభ స్థానాలకు సంబంధించి 11 మంది సభ్యుల బలం ఆ పార్టీకి ఉంది
- వారి ద్వారా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి దగ్గర కావాలన్నది జగన్ ప్లాన్.
- కొన్ని రాష్ట్రాల్లో వ్యూహాత్మకంగా రాజ్యసభ సభ్యులు పదవులకు రాజీనామా చేసి బిజెపిలో చేరుతున్నారు
- రాజ్యసభ సభ్యులతో రాజకీయం చేయాలని భావించిన జగన్ వ్యూహం ఫెయిల్ అయింది



నెల్లూరు

ఏపీలో వైసిపి క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. మొన్నటి ఎన్నికల్లో 11 స్థానాలకి పరిమితం అయ్యింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ తరుణంలో ఆ పార్టీకి రాజ్యసభ సభ్యులు కొండంత అండగా కనిపించారు. సార్వత్రిక ఎన్నికల్లో నాలుగు లోక్ సభ సీట్లు మాత్రమే ఆ పార్టీకి దక్కాయి. కానీ రాజ్యసభ స్థానాలకు సంబంధించి 11 మంది సభ్యుల బలం ఆ పార్టీకి ఉంది. - మిగతా3లో

# ప్రకాశం బ్యారేజీపై కుట్రలు

-మొదటిపేజీ తరువాయి

6 లక్షల మంది జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి. కాగా, విజయవాడ వరద బాధితులకు సాయం చేసేందుకు అనేకమంది ముందుకొస్తుండడం శుభపరిణామం అని చంద్రబాబు పేర్కొన్నారు.

కొందరు ఆర్థిక రూపేణా సాయం చేస్తున్నారని, మరకొందరు ఆహారం అందిస్తున్నారని, ఇంకొందరు ఇతర రూపాల్లో సాయం అందిస్తున్నారని వివరించారు. కానీ వైసీపీ మాత్రం విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. తమను ఓడించిన ప్రజలపై కక్ష తీర్చుకోవాలన్నట్టుగా వ్యవహరిస్తోందని, కృష్ణా నదికి వరద పోటెత్తుతున్న వేళ నదిలో మూడు పడవలు వదిలిపెట్టారని చంద్రబాబు ఆరోపించారు. ఈ పడవలు కౌంటర్ వెయిట్లకు తగిలాయి కాబట్టి సరిపోయిందని, అలాకాకుండా, బ్యారేజి కాలమ్ ను ఢీకొట్టి ఉంటే భారీ నష్టం జరిగి ఉండేదని వివరించారు. ఆ పడవలు వదిలిపెట్టిన వారిని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.



### వైసీపీ ప్రభుత్వం గండ్లు పూడ్చలేదు..

బాధితులను కలిసి వారికి అందుతున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బుడమేరుకు విజయవాడ నగరం వైపు పడిన 3 గండ్లను వైసీపీ ప్రభుత్వం ఎందుకు పూడ్చలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. బుడమేరు దాల్చిన ఉగ్రరూపంతో ఈ నీరు విజయవాడ నగరాన్ని ముంచెత్తటంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పులివాగు కూడా వచ్చి ఇక్కడే కలిసిందని తెలిపారు. ఆర్మీ కూడా చేతులెత్తేసే పరిస్థితుల్లో మంత్రి రామానాయుడు నేతృత్వంలోని బృందం అహర్నిశలు పనిచేసి బుడమేరు గండ్లు పూడ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు.

### బుడమేరుపై అక్రమ కట్టడాలు..

మరో మంత్రి నారా లోకేష్ వివిధ శాఖలను సమన్వయం చేస్తూ తెరవెనుక ఎంతో కృషి చేశారని అభినందించారు. బుడమేరుపై అక్రమ కట్టడాలు కట్టి రిజిస్ట్రేషన్‌లు చేసుకోవడంతో నీరు దిగువకు పారని పరిస్థితి తలెత్తిందని విమర్శలు చేశారు. ఓ దుర్మార్గుడి పాలనలో చేసిన తప్పుడు పనులతో ఇంతమంది ప్రజలు ఇబ్బంది పడ్డారని విమర్శలు చేశారు. జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన వ్యవస్థలను గాడిలో పెట్టడానికే 2 నుంచి 3రోజుల సమయ%శీ% పట్టిందని అన్నారు. ఎన్నో కష్టాలు నష్టాలు ఓర్చి గండ్లు పూడ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### ప్రకాశం బ్యారేజీపై కుట్రలు..

అయినా కొన్ని లీకేజీలు ఉండటంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుద్ధి లేకుండా బోట్లు వదిలి ప్రకాశం బ్యారేజీకి ముప్పు తెచ్చే కుట్రలు పన్నారని ఆరోపించారు. 10రోజులు విశ్రాంతి తీసుకోకుండా రాత్రిపగలు పని చేసిన అధికార యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు, రాజకీయ ముసుగులో మాట్లాడుతున్న నేరస్తుల ముసుగు తొలగిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్ వార్నింగ్ ఇచ్చారు. నేరస్తులను నేరస్తులుగానే ప్రజలముందు నిలపెడతానని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

### వరద నష్టంపై అధ్యయనం..

నేర సామ్రాజ్యం విస్తరణకు రాజకీయ ముసుగు తొడిగితే ఊరుకునేది లేదని మందలించారు. వరదలపై యుద్ధంలో గెలిచినా, జరిగిన నష్టాన్ని మాత్రం పూడ్చలేకపోయామని వాపోయారు. సూర్యాస్తమయం అయ్యాక యుద్ధం చేయకూడదనే నియమాలుంటాయి కానీ వరదలపై యుద్ధంలో ఆ అవకాశం కూడా లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### రేపు ఉత్తరాంధ్రలో పర్యటిస్తా..

అంతిమంగా ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసి, అంతా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వాహనాల స్పేర్ పార్ట్స్ కూడా వందశాతం సబ్సిడీ ఇచ్చేలా కంపెనీలతో మాట్లాడానని వివరించారు. రేపు ఉత్తరాంధ్రలో పర్యటిస్తానని తెలిపారు. అధికవర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిస్తానని సీఎం చంద్రబాబు చెప్పారు. విశాఖపట్నం, ఏలేరు ప్రాజెక్టు ప్రాంతాల్లో తిరిగి ఎల్లుండి నందివాడ, కొల్లేరుల్లో తిరిగి బాధితులను పరామర్శిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

# చంద్రబాబు ఢిల్లీ వెళ్లి సాయం తేవాలి..

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. బుడమేరు ముంపుతో ఏడు లక్షల మంది ప్రభావితం అయ్యారని చెప్పారు. 50 మంది వరదలతో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అపారమైన ఆస్తి నష్టంతో ప్రజలు దెబ్బతిన్నారని అన్నారు. విజయవాడకు సమీపంలోనే రాజధాని అమరావతి ఉందని చెప్పారు. ఒక్క విజయవాడలో ఇంత నష్టం జరిగితే ప్రభుత్వం ఏం చేస్తోందని షర్మిల ప్రశ్నించారు. రూ. 6, 888 కోట్ల నష్టం జరిగిందని సీఎం చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. కేంద్ర బృందాలు ఏపీకి వచ్చి, చూసి పరిశీలించి వెళ్లాయని.. మరీ సాయం ఎందుకు చేయలేదని షర్మిల ప్రశ్నించారు.. ఏపీపై కేంద్ర ప్రభుత్వానికి అంత చిన్న చూపు ఎందుకని షర్మిల నిలదీశారు.




### ఏపీకి ప్రధాని మోదీ ఎందుకు రావట్లేదు...

ఏపీ నుంచి ఎంపీలను గెలిపిస్తేనే బీజేపీ అధికారంలో ఉందన్న విషయం మరిచిపోకూడదని తెలిపారు. ప్రధాని మోదీ ఎక్కడెక్కడో తిరుగుతారని.. ఏపీకి ఎందుకు రావడం లేదని షర్మిల నిలదీశారు. అధికారం ఇచ్చిన ఏపీపై మోదీకి చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. బీజేపీతో కలిసి ఉండటంతో ఏపీకి ఒరిగిందేమీ లేదని షర్మిల విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబు ఈ విషయంపై వెంటనే ప్రజలకు సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. తాము కేంద్రానికి రాష్ట్ర సమస్యలపై లేఖ రాశామని షర్మిల గుర్తుచేశారు.

### రేషన్ బియ్యం ఎలా తింటారు..

ఆంధ్రప్రదేశ్‌లో గుక్కెడు మంచి నీళ్లు కూడా అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల బాధలు వింటే ఆవేదన కలుగుతోందని వాపోయారు. భారీ వర్షాలకు ఇంట్లో సామాన్లు కూడా ఒక్కటీ మిగల్లేదని చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు తారుమారు అయ్యాయని అన్నారు. బాధితులకు రేషన్ బియ్యం ఇచ్చారని... అవి ఎలా తింటారని ప్రశ్నించారు. ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే సీఎం చంద్రబాబు ఏం చేస్తున్నారని షర్మిల నిలదీశారు. రైల్వే శాఖ మంత్రికి లేఖ రాసినా ఎందుకు స్పందన లేదని షర్మిల అడిగారు.

### రైల్వేశాఖ పట్టించుకోదా..

రైళ్లకు నీటిని విజయవాడలోనే నింపుతారని తెలిపారు. రూ. 6వేల కోట్ల ఆదాయం ఇచ్చే రైల్వేకు ప్రజల పట్ల బాధ్యత లేదా అని షర్మిల నిలదీశారు. ఏపీ ప్రజల సమస్యలు పట్టించుకోని బీజేపీతో ఉండటం ఏపీకి ఏం అవసరమో చంద్రబాబు ఆలోచించాలని అన్నారు. బుడమేరు ముంపు తప్పు మీదంటే మీదని వైసీపీ, టీడీపీ విమర్శలు చేసుకుంటున్నాయని షర్మిల ఆక్షేపించారు.

### వైఎస్ హయాంలో 'ఆపరేషన్ కొల్లేరు'

గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 'ఆపరేషన్ కొల్లేరు' చేపట్టి కొంతమేర పనులు పూర్తి చేశారని గుర్తుచేశారు. ఆ తర్వాత వచ్చిన పాలకులు ఆక్రమణలను ప్రోత్సహించారని ఆరోపించారు. కనీసం కాల్వలకు చేయాల్సిన మరమ్మతులు కూడా ఎందుకు చేయలేదని నిలదీశారు. బుడమేరు ముంపునకు అందరూ కారకులేనని విమర్శలు చేశారు. ప్రజల గురించి ఆలోచన చేసే కాంగ్రెస్ ఏపీలో అధికారంలోకి రావాలని కోరుకున్నారు. ఆక్రమణలు పూర్తిగా తొలగించి చర్యలు తీసుకోవాలని అన్నారు. వరద బాధిత కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున సహాయం అందజేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

### బాధితులకు లక్ష రూపాయల సాయం చేయాలి..

ప్రజలను పట్టించుకోని ప్రభుత్వాలకు ఓటమి తప్పదని హెచ్చరించారు. ఈ విషయాన్ని గుర్తించి సీఎం చంద్రబాబు బాధితులకు వెంటనే లక్ష రూపాయల సాయం చేసి ఆదుకోవాలని కోరారు. కనీసం రూ. 15, 000 వేలు ఇప్పుడు ముందస్తుగా సాయం చేయాలని అన్నారు. పంట నష్టం కూడా అంచనా వేసి రైతులను ఆదుకోవాలని షర్మిల కోరారు.

### మోదీ నుంచి చంద్రబాబు రూ. 10 వేల కోట్లు తేవాలి..

మారుమూల ప్రాంతాలకు సహాయం అందేలా చూడాలని అన్నారు. చిన్న పిల్లల దగ్గర నుంచి చంద్రబాబు డబ్బు తీసుకోడం కాదని.. బీజేపీ నుంచి చంద్రబాబు డబ్బులు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఏపీ ఎంపీల ద్వారా ప్రధాని అయిన మోదీని ఈ విషయంలో నిలదీయాలని అన్నారు. పిల్లల దగ్గర ఎందుకు.. మోదీ నుంచి రూ. 10 వేల కోట్లు సీఎం చంద్రబాబు తేవాలని వైఎస్ షర్మిల కోరారు.

# రాజ్యసభలోనూ... ఇక టీడీపీ

-మొదటిపేజీ తరువాయి

వారి ద్వారా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి దగ్గర కావాలన్నది జగన్ ప్లాన్. అయితే ఇప్పటికే చంద్రబాబు కేంద్ర పెద్దలకు దగ్గరయ్యారు. ఎన్డీఏ 3 లో కీలకంగా మారారు. ఈ తరుణంలో రాజ్యసభ సభ్యుల ద్వారా రాజకీయం చేయాలని జగన్ భావించారు. తన అవసరం బిజెపికి వస్తుందని ఆశించారు. అందుకే లోక్సభ స్పీకర్ ఎన్నిక సమయంలో అడిగిందే తడవుగా జగన్ మద్దతు ప్రకటించారు. ఇదే మాదిరిగా బిజెపి రాజ్యసభలో తన సాయాన్ని అర్థిస్తుందని భావించారు. రాజ్యసభలో బిజెపికి తగినంత బలం లేకపోవడమే అందుకు కారణం. సార్వత్రిక ఎన్నికల్లో చాలామంది బిజెపి రాజ్యసభ సభ్యులు ఎంపీలుగా పోటీ చేశారు. ఎన్నికల్లో అనూహ్యంగా ప్రతిపక్షాలు పుంజుకోవడంతో బలమైన అభ్యర్థులను బరిలో దించాలని భావించి.. బిజెపి రాజ్యసభ సభ్యులను పోటీ చేయించింది. వారు ఎంపీలుగా గెలిచారు. దీంతో రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అందుకే రాజ్యసభలోబిజెపికి బలం తగ్గింది. ఆ బలాన్ని భర్తీ చేసి బిజెపికి దగ్గర కావాలని జగన్ భావించారు. అయితే ఇప్పుడు బిజెపికి సొంతంగానే రాజ్యసభలో బలం ఏర్పడింది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లోబిజెపి ప్రాతినిధ్యం పెరిగింది. కొన్ని రాష్ట్రాల్లో వ్యూహాత్మకంగా రాజ్యసభ సభ్యులు పదవులకు రాజీనామా చేసి బిజెపిలో చేరుతున్నారు. అటువంటి వారి స్థానంలో బిజెపి సభ్యులేరాజ్యసభ సభ్యులుగా ఎన్నికవుతున్నారు. దీంతో బిజెపికి బలం చేకూరుతోంది. రాజ్యసభలో సంపూర్ణ అధిక్యత సాధించింది బిజెపి. దీంతో వైసిపి ఆశలు నెరవేరలేదు. రాజ్యసభ సభ్యులతో రాజకీయం చేయాలని భావించిన జగన్ వ్యూహం ఫెయిల్ అయింది. ప్రస్తుతం రాజ్యసభలో ఎన్డీఏ బలం 119. ఇందులో బిజెపికి సొంతంగా 96 మంది సభ్యులు ఉన్నారు. మిగతావారు మిత్రపక్షాలకు చెందినవారు. రాజ్యసభలో ఏదైనా బిల్లును ప్రవేశపెట్టాలంటే అవసరమైన సాధారణ మెజారిటీ 117. అంటే కావలసిన దానికంటే రెండు సీట్లు అదనంగా ఎన్డీఏకు ఉన్నాయి. దీంతో రాజ్యసభ సభ్యుల ద్వారా బిజెపికి దగ్గర కావాలన్న వైసీపీ ఆశలు నీరుగారిపోయాయి. ఇప్పటినుంచి కేంద్రంలో బిజెపి రాజ్యసభ సభ్యుల పెరుగుదలే కానీ? తగ్గే ఛాన్స్ లేదుప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడం.. 165 స్థానాల్లో గెలుపొందడంతో రాజ్యసభ సభ్యుల ప్రాతినిధ్యం పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో వైసీపీకి బలం తగ్గుతోంది. ఇటీవలే ఆ పార్టీకి చెందిన మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు రాజీనామా చేశారు. ఆ పార్టీ బలం తొమ్మిదికి తగ్గింది. అయితే ఇప్పుడు బిజెపి రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ దక్కించుకోవడంతో.. రాజ్యసభ సభ్యుల ద్వారా బిజెపికి దగ్గర కావాలన్నా జగన్ ప్రభుత్వం ఫలించే అవకాశం లేదు.



## ప్రజలు జలసమాధి అయ్యేలా జగన్ కుట్ర



-మొదటిపేజీ తరువాయి

మంది ప్రజలు జల సమాధి అయ్యేలా పన్నిన కుట్ర బట్టబయలైందని ధ్వజమెత్తారు. ప్రకాశం బ్యారేజీని పడవలతో కూల్చేయాలనే కుట్ర ప్లాన్ చేసింది జగన్ అయితే, ప్లాన్ అమలు చేసింది వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం, వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేషని ఆరోపించారు. కుట్రలు బయటపడకుండా వరద ముంపునకు ప్రభుత్వమే కారణమంటూ విషప్రచారం చేస్తుందని వెల్లడించారు. ప్రకాశం బ్యారేజి గేట్లను బోట్లు ఢీకొట్టిన ఘటన పూర్తిగా రాజకీయ రంగు పులుముకుంది. ఈ బోట్లను వైసీపీ వాళ్లే కుట్రపూరితంగా వదిలారని టీడీపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో, మంత్రి నారా లోకేశ్ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రకాశం బ్యారేజిని కూల్చి లక్ష మందికి పైగా ప్రజలను చంపాలనేది జగన్ లక్ష్యమని ఆరోపించారు.

"గత ప్రభుత్వ హయాంలో సైకో జగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యామ్ ను కొట్టుకుపోయేలా చేసి ప్రాణ నష్టానికి కారణమయ్యారు. 50 మందిని చంపేసి, ఐదు గ్రామాలను నామరూపాల్లేకుండా చేశారు. ఇప్పుడు ప్రకాశం బ్యారేజిని ఇనుప పడవలతో ఢీకొట్టి కూల్చాలన్ని కుట్ర చేశారు.

విజయవాడతో పాటు పదుల సంఖ్యలో లంక గ్రామాలను నామరూపాల్లేకుండా చేయాలన్న సైకో జగన్ కుట్ర బయటపడింది. ప్రజలను జలసమాధి చేయాలన్న కుట్రకు ప్లాన్ చేసింది సైకో జగన్ అయితే... ఆ ప్రణాళికను అమలు చేసింది తలశిల రఘురాం, నందిగం సురేశ్" అంటూ నారా లోకేశ్ వివరించారు.

తమ కుట్రలు బయటపడకుండా... వరద ముంపునకు కారణం ప్రభుత్వమే అంటూ సైకో జగన్ ముఠా విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

## జగన్ మోహన్ రెడ్డిపై దేశద్రోహం కేసు పెట్టాలి



**విశాఖపట్నం:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై దేశద్రోహం కేసు పెట్టాలని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత పదిరోజులుగా భారీ వర్షాలు, వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయని చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి సహాయక చర్యలను ఎప్పటికప్పుడూ పర్యవేక్షించారని వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా సహాయం అందింస్తోందని హెూం మంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. ఈరోజు(మంగళవారం) విశాఖపట్నంలో హెూంమంత్రి అనిత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ... జగన్ రెండుసార్లు బయటికి వచ్చి తమ ప్రభుత్వంపై బురదజల్లి వెళ్లిపోయారని ఆరోపణలు చేశారు. ప్రకాశం బ్యారేజీకి పూర్తిస్థాయిలో వరద చుట్టూ ముడుతుంటే, దానిని కూడా డిస్ట్రబ్, విధ్వంసం చేయడానికి జగన్, వైసీపీ నేతలు ప్రయత్నాలు చేశారని విమర్శలు చేశారు. ఏపీలో విధ్వంసం సృష్టించడానికి బోట్లను, వదిలిపెట్టారని ఇరిగేషన్ అధికారులే చెబుతున్నారని అన్నారు. ప్రకాశం బ్యారేజీ పిల్లర్లను ఢీ కొట్టి ప్రమాదం జరిగితే, కొన్ని వేల మంది ప్రాణాలు పోయేవని హెూం మంత్రి వంగలపూడి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్దండ రాయపురంలో ఉన్న బోట్లు అక్కడికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఈరోజు వరకు బోట్లు పోయాయని ఎవరు ఎందుకు ఫిర్యాదు చేయలేదని నిలదీశారు. వైసీపీ నేతలు నందిగామ సురేష్, తలసీల రఘురాం అనుచరులకు చెందిన బోట్లతోనే ఈ కుట్రకు పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. క్రిమినల్ మైండ్ ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఆలోచించరనడానికి ఇదొక ఉదాహరణ అని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని వేషాలు వేసిన అవి వర్కౌట్ కాలేదని అన్నారు. విపత్కర సమయంలో ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూడటం దారుణమని అన్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చినప్పటికీ.. జగన్‌కు ఇంకా బుద్ధి రావడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశద్రోహం కేసు జగన్ మోహన్ రెడ్డిపై పెట్టాలని అన్నారు. సమాజంలో తిరిగే అర్హత ఆయనకి లేదని హెూం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు.

## వైసీపీ నాయకులపై కక్ష తీర్చుకోవడానికే చంద్రబాబు వరద రాజకీయం



**అమరావతి :** ఏపీలో వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయన్న కక్షతో చంద్రబాబు వరదలను రాజకీయం కోసం ఉపయోగించుకుంటున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. వైఎస్ జగన్ అంటే చంద్రబాబుకు భయమని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరూ ఊహించని విధంగా వరదలు వస్తే వైసీపీ నిర్లక్ష్యం వల్లే వచ్చాయని ఆరోపించడం దారుణమని అన్నారు. ప్రభుత్వానికి వరదలపై సమాచారం ఉన్నాగాని ముందస్తు చర్యలు తీసుకోక పోవడం వల్లే విజయవాడకు విపత్తు వచ్చిందని పేర్కొన్నారు. వరదల వల్ల అనేక బోట్లు ప్రకాశం బ్యారేజీలో కొట్టుకుపోయాయని వివరించారు. టూరిజం బోట్లు కూడా ప్రవాహంలోకి కొట్టుకు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. వైసీపీ నాయకులు నాలుగు భారీ పడవలను వదిలి గేట్లను దెబ్బతీయాలని కుట్ర పన్నారని ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండించారు. బోట్ల కేసులో అరెస్టయిన కోమటి రామ్మోహన్, ఉషాద్రి టీడీపీ నేతలకు సన్నిహితులని ఆరోపించారు.

## పల్నాడులో మళ్లీ ఉద్రిక్తత

పల్నాడులో మళ్లీ ఉద్రిక్తత నెలకొంది. వైసీపీ నేతల కాన్వాయ్‌పై టీడీపీ కేడర్ దాడికి పాల్పడింది. కర్రలతో వైసీపీ నేతల కార్లపై దాడి చేశారు. 14వ మైలు దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో ఒక కారు అద్దాలు ధ్వంసమైనట్లు సమాచారం. పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు వరద ముంపు గ్రామాల పరిశీలనకు వెళ్తున్న సమయంలో టీడీపీ కార్యకర్తలు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. దాంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ కారణంగా 14వ మైలు వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ ఉద్రిక్తత నేపథ్యంలో నంబూరు శంకర్రావు గుంటూరుకు వెళ్లిపోయారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల కుటుంబం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 10)
తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కందుల వసంతలక్ష్మి కుమార్తె భవ్య నందిని దర్శించుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర టిఎన్ఎస్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల (తరువాయి 4లో...)

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## రూ.7.7 కోట్లు అందించిన పంచాయతీ రాజ్ ఛాంబర్

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 10)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి 7 కోట్ల 70 లక్షల రూపాయలు విరాళాన్ని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ అందజేశారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా సంభవించిన వరద ప్రభావిత ప్రాంతాలలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు స్థానిక సంస్థల తరపున అండగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఇటీవల అత్యవసరంగా నిర్వహించిన జూమ్ మీటింగ్లో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్ల సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు ఒక నెల గౌరవ వేతనాన్ని 4




# వరద బాధితుల కోసం విద్యుత్ ఉద్యోగులు భారీ విరాళం

## రూ.10,61,81,614లను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేత

(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 10)
వరద బాధితుల కోసం విద్యుత్ శాఖ ఉద్యోగులు భారీ విరాళాన్ని ప్రకటించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నేతృత్వంలో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఒక రోజు జీతాన్ని విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తం రూ. 10,61,81,614 లను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ... వరద బాధితులను ఆదుకోవడానికి విద్యుత్ ఉద్యోగులు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది. వారి ఒకరోజు జీతాన్ని రూ. 10,61,81,614 ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. గత పది రోజులుగా విజయవాడ నగరంలో వరదల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ముందుచూపుతో వ్యవహరిస్తూ బాధితులకు అండగా నిలబడుతూ పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కాపాడారు. 70 ఏళ్లకు పైబడినా కూడా సీఎం రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి అందిస్తున్న సేవలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగులు కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పని చేస్తూ తమ సేవలు అందిస్తున్నారని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులు సమిష్టి కృషి కారణంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో 3-4 లక్షల విద్యుత్ కనెక్షన్ల పునరుద్ధరణ చేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ మాట్లాడుతూ... విద్యుత్ శాఖ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే కాకుండా ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు కూడా ముందుంటారని తెలిపారు. విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు కూడా ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పని చేస్తారని అన్నారు. ఇప్పుడు కూడా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్కో జేఎండీ కీర్తి చేకూరి, సీపీడీసీఎల్ సీఎండీ పట్టన్ శెట్టి రవి సుభాష్, విద్యుత్ ఇంజనీర్ల అసోషియేషన్ ప్రతినిధులు, విద్యుత్ ఉద్యోగుల ఐకాస ప్రతినిధులు పాల్గొన్నారు.




# రిమ్స్ డాక్టర్ల నిర్లక్ష్యం, ట్రీట్మెంట్ రికార్డులు మాయంపై విచారణ హుళక్కేనా?

## ఫిర్యాదుదారుడు లేకుండా విచారణ

## విచారణకు హాజరుకాని ఇద్దరు విచారణ డాక్టర్లు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10):
రిమ్స్ డాక్టర్ల నిర్లక్ష్యం, ట్రీట్మెంట్ రికార్డుల మాయంపై జరిగే విచారణ హుళక్కేనని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రిమ్స్ ఆవరణలో సుజన్ విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ పేషెంట్ మక్కెన వర కుమార్ ఫిర్యాదు మేరకు మంగళవారం రిమ్స్ లో జరగాల్సిన విచారణకు నలుగురు టీమ్ ఆఫ్ డాక్టర్స్ లో ఇద్దరు డాక్టర్లు హాజరు కాలేదని సుజన మండిపడ్డారు. జూలై 13న దాడికి గురై, రిమ్స్లో ట్రీట్మెంట్ నిరాకరణకు గురైన దళిత యువకుడు వర కుమార్ ట్రాట్మెంట్ రికార్డులను మాయం చేశారన్నారు. వరకుమార్ పై దాడి చేసిన యువకుల ప్రమేయంతో వరకుమార్ ను రిమ్స్ నుంచి బయటకు పంపించిన డాక్టర్లు సునీల్ మరియు భాషలపై తాను, దళిత నాయకులు నీలం నాగేంద్రరావులు సెప్టెంబర్ 5న రిమ్స్ సూపర్నెంట్ దుర్గాదేవికి ఫిర్యాదు చేశామన్నారు. వర కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసిన పోలీసులకు డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులో కుమారుకు నిజంగా తగిలిన నిజమైన గాయాల గురించి రిమ్స్ డాక్టర్లు ప్రస్తావించలేదని, ట్రీట్మెంట్ రికార్డుల మాయం చేశారని ఫిర్యాదు చేసేమన్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 10 మంగళవారం నలుగురు టీం ఆఫ్ డాక్టర్స్ తో విచారణ జరిపిస్తామని సూపర్నెంట్ దుర్గాదేవి హామీ ఇచ్చారన్నారు. 11 గంటలకు ఫిర్యాదుదారుడ్ని విచారణకు రమ్మన్నారని, రిమ్స్ సూపరింటిండెంట్ కనిపించకుండా పోయారని, నలుగురు విచారణ కమిటీ సభ్యుల్లో ఇద్దరు డాక్టర్లు విచారణకు హాజరు కాలేదన్నారు. ఫిర్యాదుదారులు లేకుండా విచారణ జరుగుతామని హాజరైన ఇద్దరు డాక్టర్లు చెప్పారని నాలుగు గంటల వరకు ఫిర్యాదుదారుడు విచారణ హాలు వద్దనే ఉన్నప్పటికి, విచారణ జరపాల్సిన డాక్టర్లు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. విచారణ కమిటీ సభ్యుల్లో ఆర్ఎంవో చెంచయ్య, ఈ ఎన్ టి హెచ్ ఓ డి ప్రభాకర్ విచారణకు హాజరు కాలేదని, డిప్యూటీ డైరెక్టర్ మంజుల, చైర్మన్ ఎలిజిబెత్ రాణి హాజరయ్యారన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన రికార్డులు మాయమయ్యేందుకు కారణమైన డాక్టర్లు సునీల్ గవాస్కర్, భాషాలను నేరం నుంచి కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సుజన ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ కమిటీ సభ్యులు విచారణకు హాజరు కాకపోవడం, ఫిర్యాదుదారుడు లేకుండా విచారణ చేస్తామని చెప్పటం ఇందులో భాగమే అన్నారు. బాధితుడికి న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని సుజన్ మాదిగ స్పష్టం చేశారు.

# కోర్టులో లొంగిపోయిన మేయర్ భర్త జై వర్ధన్

## 14 రోజులు రిమాండ్ విధించిన జిల్లా జడ్జి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 10)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నగర పాలక సంస్థ కార్పొరేషన్‌లో సంతకాల ఫోర్ జిరి అభియోగాలు, నేర ఆరోపణలు ఎదుర్కొంటున్న నగర మేయర్ స్రవంతి భర్త జై వర్ధన్ మంగళవారం జిల్లా కోర్టులో లొంగిపోవడం జరిగింది. జిల్లా జడ్జి ఈ మేరకు 14 రోజులు రిమాండ్ విధించారు. తన భార్య నెల్లూరు నగరమేరుగా ఉంటూ ఐఏఎస్ అధికారుల సంతకాల ఫోర్జరీ కేసు లో గత కొన్ని నెలల నుండి జై వర్ధన్ పై కేసులు నమోదయ్యాయి. అప్పటి నుంచి అతను పరారీలో ఉన్నాడు. రాష్ట్రంలో ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలో రావడంతోటే వేరే ఒక యువ న్యాయవాది కోర్టులో వేసిన ఫిర్యాదు మేరకు నెల్లూరు నగర శాసనసభ్యులు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ దీనిపై ప్రత్యేక దృష్టి సాధించారు. అందులో భాగంగానే నగర మీరు భర్తపై, మరి కొందరిపై కేసులు నమోదు చేయడం జరిగింది. పరారీలో ఉన్న జై వర్ధన్ మంగళవారం కోర్టులో లొంగిపోయారు.

# ఫిజికల్ డైరెక్టర్ పై డిప్యూటీ కలెక్టర్ విచారణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
ఒంగోలులోని పీవీఆర్ బాలికోన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జ్యోత్నపై వచ్చిన ఆరోపణలపై డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు విచారణ జరిపారు. ఆ పాఠశాలలో చదువుతున్న తన కుమార్తెలను ఫిజికల్ డైరెక్టర్ అసభ్య పదజాలంతో దూషిస్తూ అందరి ముందు కొడుతున్నారంటూ విద్యార్థినుల తల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఈ ఘటనపై విచారించి నివేదిక అందించాలని డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరరావును ఆదేశించారు. ఈ నేపథ్యంలో విచారణ అధికారి లోకేశ్వరరావు పీవీ ఆర్ బాలికొన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు, ఫిర్యాదు చేసిన విద్యార్థినుల తల్లి, ఫిజికల్ డైరెక్టర్ ను విడివిడిగా విచారించారు. ఫిజికల్ డైరెక్టర్ వ్యవహారశైలిపై విద్యార్థినులతో మాట్లాడారు. విచారణ అనంతరం డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్లు తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల కుటుంబం



అనిల్ సురేఖ దంపతులు, మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, వైయస్ దంపతులు తదితరులు ఉన్నారు.

# డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

ముఖ్యమంత్రి సహాయనిధికి ఇవ్వాలని తీర్మానించడం జరిగింది. అందులో భాగంగా సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఒక నెల గౌరవ వేతనం ఏడు కోట్ల 70 లక్షలను రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి నేరుగా పవన్ కళ్యాణ్ గారికి ముఖ్యమంత్రి సహాయనిధికి జమ చేయవలసిందిగా అంగీకార తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఉపముఖ్యమంత్రి , పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసిన వారిలో మాజీ ఎంఎల్ సి వై వి బి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకత్వంలో బిర్రు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ ,పగడాల రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం,) కొండయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం ,లెనిన్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం,గల్లా తిమోతి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, కల్లూరి శ్రీనివాస్, గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు,రావెళ్ళ సుధాకర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ రహిత ప్రాంతంగా కోవూరు నియోజకవర్గం

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 10)**

కోవూరు నియోజకవర్గం క్యాన్సర్ రహిత నియోజకవర్గంగా గుర్తించేందుకు తాను సాయి శక్తుల కృషి చేస్తానని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం విపిఆర్ ఫౌండేషన్ ట్రస్ట్, సిమ్స్ హాస్పిటల్ డాక్టర్స్ ఆధ్వర్యంలో ఇందుకూరుపేటలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో క్యాన్సర్ రహిత చేయడమే తన ప్రధాన ఉద్దేశం అని ఆమె అన్నారు. క్యాన్సర్ వ్యాధి అనేది భయంకరమైన వ్యాధి కాదని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. దానికి సంబంధించి విపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం సిమ్స్ డాక్టర్ల నిపుణుల ద్వారా నియోజకవర్గంలోని ప్రజలందరికీ చికిత్స చేయబడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, సిమ్స్ వైద్య నిపుణులు పాల్గొన్నారు.



# కొలకలూరి అబ్రహంని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**

ఒంగోలులోని రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఉప్పుగుండూరు గ్రామస్తులు కొలకలూరి అబ్రహంని పరామర్శించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్ , జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కైపు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీపతి సతీష్ అబ్రహం త్వరగా కోలుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. కుటుంబసభ్యులతో మాట్లాడారు. అబ్రహం కుటుంబసభ్యులను మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం ఫోన్ కాల్ ద్వారా పరామర్శించారు.

# సీఎంఆర్ఎఫ్ కు బల్లికురవ కలర్ గ్రానైట్స్ క్వారీ ఓనర్స్ అసోసియేషన్ భారీ విరాళం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**

విజయవాడ వరద బాధితుల కోసం బల్లికురవ కలర్ గ్రానైట్స్ క్వారీ ఓనర్స్ అసోసియేషన్ భారీ విరాళాన్ని ప్రకటించింది. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆధ్వర్యంలో క్వారీ ఓనర్స్ రూ. 50 లక్షల చెక్కుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. వరద బాధితులను ఆదుకునే దిశగా క్వారీ ఓనర్స్ ముందుకు రావడం పై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. వరద బాధితుల సహాయార్థం దాతలు ఇంకా ముందుకు రావాలని కోరారు. మానవత్వంతో ముందుకు వచ్చి సహాయం చేసిన క్వారీ ఓనర్స్ ను గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. రూ. 50 లక్షలను తమ వంతుగా సీఎం సహాయనిధికి అందజేస్తున్నట్లు క్వారీ ఓనర్స్ ప్రకటించారు.

# ప్రశ్నించే వారిపై నల్ల చట్టాలు ప్రయోగిస్తున్నారు

## కుల నిర్మూలన పోరాట సదస్సులో హైకోర్టు న్యాయవాది జై భీమా రావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**

ప్రశ్నించే ప్రజాస్వామిక వాదులను అక్రమంగా నల్ల చట్టాలు ప్రయోగించి అరెస్టు చేసి ప్రజల పక్షాన పోరాడే వారి గొంతు నొక్కేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని హై కోర్ట్ అడ్వకేట్ జై భీమా రావు అన్నారు. కేవీన్ పి ఎస్ ఆధ్వర్యంలో ఒంగోలు మెడికల్హాలులో జరిగిన కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర సభ్యులు మనం ప్రసాదరావు సంస్మరణ సభ సందర్భంగా నల్ల చట్టాలు ప్రజాస్వామ్యం అనే అంశంపై జరిగిన రాష్ట్ర సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో కులగణమును జరపకుండా అత్యధికలుగా ఉన్న బీసీ కులాలను అణగదొక్కేందుకు వారి హక్కులను కాలరాసేందుకు బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. పాలకుల నిరంకుశత్వాన్ని ప్రజల తరపున ప్రశ్నించిన కుల నిర్మూలన పోరాట సమితి నాయకులపై అక్రమంగా కేసులు పెడుతున్నారని అన్నారు. ప్రజలకు అండగా నిలబడుతున్నారని పోలీస్ వ్యవస్థ మనం ప్రసాదునునల్ల కొబ్రా పేరుతో అతి దారుణంగా నరికి చంపారని, కేవన్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దుడ్డు ప్రభాకర్, ఆర్‌కే భార్య శిరీషాలను అరెస్టు చేశారని అన్నారు. రాజ్యం ఎంత గట్టిగా ప్రజా సంఘాలను అణిచివేయాలని చూస్తే అంతే గట్టిగా పోరాటాలు చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కే కృష్ణ,విరసం నాయకులు జి కళ్యాణ రావు, తెలంగాణ అధ్యక్షుడు డి. చంద్రశేఖర్, కోశాధికారికే బాలయ్య, జిల్లా కార్యదర్శి దుడ్డు వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.






# సబ్ కలెక్టర్‌ను కలిసిన శాసనాల



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 10)**

నూతనంగా సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వెంకట్ త్రివినాథ్‌ను మంగళవారం తన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణిలకు పౌష్టికాహారం





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 10)**

అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సరైన పౌష్టికాహారం ప్రతిరోజు అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు, చిన్నపిల్లలు తిని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని ఐసిడిఎస్ సుశీలాదేవి సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. సెప్టెంబర్ నెల మొత్తం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని ఐసిడిఎస్ అర్బన్ కేంద్రం నందు పోషకాహార వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పోషక పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ బి.సుశీల దేవి హాజరై పోషకాహార ఉపయోగాలను గర్భిణీలకు వివరించారు.సెప్టెంబర్ నెల 1వ తేదీ నుండి 30 తేదీ వరకు పోషక ఆహార వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని సాయిబాబా మందిర్ ఏరియాలో 45 అంగన్వాడి కేంద్రాల నందు గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు పోషక పదార్థాల వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పదార్థాలను తీసుకొని, ఆరోగ్యంగా ఉండాలని, సరైన ఆహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని, బి సుశీల దేవి అన్నారు.ఏ ఆహారం తీసుకుంటే ఆరోగ్యకరంగా ఉంటారు సంబంధిత విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జేబీనా సుల్తానా, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# సూదలగుంట మృతి తీరని లోటు



**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, సెప్టెంబర్ 10)**

టంగుటూరు కేంద్రంగా లారీ యజమానులకు అందదండల నిస్తు టంగుటూరు లారీ యజమానుల సంఘాన్ని ప్రగతి పథంలోకి తీసుకువెళ్ళిన సూదల గుంట వెంకటేశ్వర్లు మృతితో సోక సముద్రం లో మునిగి పోయారు. తమ కుటుంబ పెద్దని కోల్పోయిన రీతిలో లారీ యజమానులు ఆయన మృతి వార్తని తట్టుకోలేక పోయారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా లారీ యజమానులను అందరినీ ఒకటిగా పరిగణించి సేవలు అందించిన ఆయన లేని లోటు తీర్చలేనిది అని లారీ యజమానుల బాధను వ్యక్తం చేశారు. సూదలగుంట వెంకటేశ్వర్లు మృతికి సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# విద్యుత్ షాక్ తగిలి భవననిర్మాణ కార్మికుడు మృతి



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 10)

కంభం పట్టణంలోని శీలం వీధి లోని టైల్స్ మేస్త్రి ఖలీల్ నూతన గృహంలో బండలు పరుస్తూ ఉండగా కరెంట్ షాక్ తగిలి భవన నిర్మాణ కార్మికుడు దూదేకుల ఖలీల్ మృతి చెందాడు. ఇతను కంభం అర్బన్ కాలని నివాసి మృతుడికి భార్య కుమారుడు ఉన్నట్టు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటుకు హామీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 10)
కనిగిరి మోడల్ స్కూల్ నందు చదువుతున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులు పబ్లిక్ పరీక్షల దృష్ట్యా మోడల్ స్కూల్ అధ్యాపక బృందం ప్రత్యేక స్టడీ అవర్స్‌ను సాయంత్రం నాలుగు నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తున్నందున మోడల్ స్కూల్లో చదువుతున్న 10వ తరగతి ,ఇంటర్మీడియట్ విద్యార్థులకు కనిగిరికి వచ్చి వారి స్వగ్రాములకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేనందున వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు విద్యా కమిటీ దృష్టికి తీసుకురాగా మంగళవారం ఉదయం 11 గంటలకు కనిగిరి డిపో మేనేజర్‌ని సంప్రదించగా వారు పనిలో బిజీగా ఉన్నందున పేరెంట్ కమిటీ ఆఫీసులో ఉన్న రాణి మేడమ్‌ని కలిసి అర్జీ అందజేసి సాయంత్రం ఐదు గంటలకు ప్రత్యేక బస్సును పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు 110 మంది ఉన్నందున వారికి బస్సు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అందుకు మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పరిశీలించి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఎస్ఎంసి ఛైర్మన్ పందిటి మోహన్, కమిటీ మెంబర్లు ఆంధ్ర శ్రీనివాసులు, తాతపూడి జాన్సన్, సురేష్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# రావిపాడులో అంగరంగ వైభవంగా వినాయకచవితి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 10)
మండలంలోని రావిపాడు గ్రామంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి పిల్లలు పెద్దలు అందరూ కలిసి వినాయక చవితి సంబరాలు జరుపుకొని అనంతరం అందరూ కలిసి రావిపాడు గుండ్లకమ్మలో గణేష్ నిమజ్జనం చేశారు.

# ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే లక్ష్యం

## యర్రగొండపాలెంలో మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తాం

### యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు

### ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు విశేష స్పందన






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 10)
యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్, జగ్జీవన్ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని అన్నారు. అందుకే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వగానే మొదటి సంతకం మెగా డీఎస్సీ మీద చేసారన్నారు. యర్రగొండపాలెంలో కూడా బహుళజాతి కంపెనీలతో నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి కల్పిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నిరుద్యోగ అభ్యర్థులు, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జిల్లా అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కును ప్రవేట్ పరం చేయొద్దు

## ఏఐటియుసి డిమాండ్

(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, సెప్టెంబర్ 10)
విశాఖపట్నం ఉక్కు పరిశ్రమను ప్రైవేటు పరం చేయొద్దని




ఏఐటీయూసీ, ప్రజా సంఘాలు సెప్టెంబర్ 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఆ సందర్భంగా ఏఐటియుసి సత్యవేడు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ 32 మంది ఆంధ్రుల ప్రాణాల బలిదానంతో సాధించుకున్న పరిశ్రమని. ఆనాడు ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో ఢిల్లీ పార్లమెంట్లో ఉన్న కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఉమ్మడిగా తమ పదవులకు రాజీనామాలు చేశారని చిన్ని రాజ్ గుర్తు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ 20వేల ఎకరాలలో విస్తరించి సంవత్సరానికి 73 లక్షల దేశంలోనే నాణ్యత గల ఉకుక్ తయారు చేయగలిగినటువంటి. వేలాదిమంది కార్మికులు ఉద్యోగస్తులకు ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమని రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్ర రాష్ట్రానికి తల మానికంగా ఉన్న పెద్ద పరిశ్రమని. విశాఖ ఉక్కు ఆంధ్రులఅకు అనే నినాదం చరిత్ర కలిగిందని, ఇలాంటి పరిశ్రమను ప్రైవేట్ పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పంనుతుందని రాష్ట్రంలో ఉన్న గత ప్రభుత్వం ఇప్పుడున్న ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటుపరం కాకుండా ఉండడానికి కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి చర్యలకు పూనుకోవడం లేదని ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని ఇది రాష్ట్ర ప్రజలకు రాష్ట్రంలో నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని ఆయన అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం సొంతంగా గనులు ఏర్పాటు చేయకపోగా పక్కనే ఉన్న గంగవరం పోర్టు నుంచి కోకింగ్ కోల్ ను రానివ్వడం లేదు అందువల్ల గత సంవత్సరం రోజుకు 10 కోట్లు నష్టం వస్తా ఉంటే ఈ సంవత్సరం రోజుకు 15 కోట్లు నష్టం వస్తా ఉందని ఉత్పత్తి సామర్థ్యం కూడా గతంలో 73 లక్షల టన్నులు ఉంటే ఇప్పుడు 45 లక్షల టన్నులకు దిగజార్చారని ఈ విధంగా నష్టాల ఊబిలోకి నెట్టి ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రబన్నుతున్నాయని పై చర్యలు విరమించుకొని పరిశ్రమను కాపాడాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి ఖాతారి తరుణ్ కుమార్. మాట్లాడుతూ కేంద్ర ఉక్కు గనుల మంత్రి కుమారస్వామి సహాయం మంత్రి శ్రీనివాస్ వర్మ ఇటీవల ఉక్కు పరిశ్రమకు వచ్చినప్పుడు ప్రైవేట్ పరం కానీ మని ఇచ్చినటువంటి హామీని నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరిక చేశారు. సత్యవేడు నియోజకవర్గ ఏఐటియుసి యువనాయకులు నాగార్జున చంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో విశాఖ ఉక్కును ప్రైవేటు పరం కానీ మని హామీ ఇచ్చారని, ఆ మాటను కాపాడుకోవాలన్నారు. లేకుంటే చరిత్ర హీనులవుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డి సిద్దులయ్య, బి చంద్ర శేఖర్, పి బాల గురునాథం, ఎన్ కృష్ణమూర్తి, ఆటో యూనియన్ నాయకులు జయరామయ్య, ముని రాజ, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌గా డాక్టర్ హర్ష ప్రీతం దేవ్‌కుమార్

## అభినందనలు తెలిపిన సహచర మిత్రులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
ఆంధ్రకేసరి యూనివర్శిటీ జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్)కో ఆర్డినేటర్‌గా సోషల్ వర్క్ విభాగంలో అధ్యాపకునిగా పని చేస్తున్న డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్‌ను నియమిస్తూ ఏ.కే.యూ.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. గతంలో ఆయన ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్‌గా పని చేయడం జరిగింది. గత ఏడాది కాలం పాటుగా ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్‌గా ఆయన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అభివృద్ధికి చేసిన సేవలను పరిగణలోకి తీసుకున్న యూనివర్సిటీ అధికారులు మరలా కూడా ఆయన్నే సదరు పోస్టులో నియమించేందుకు సంకల్పించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి సూచనల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు ఏ.కే.యూ.నూతన ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్‌గా డాక్టర్ హర్షను నియమించడంతో ఆయన మంగళవారం నాడు వి.సి.ప్రొఫెసర్ మూర్తి ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. అనంతరం డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తనకు ఈ అవకాశాన్ని ఇచ్చిన వి.సి.ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు తదితరులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతాయుతంగా పని చేసి ఆంధ్ర కేసరి యూనివర్శిటీని ఉద్యాన వనంగా తీర్చి దిద్దేందుకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు. నూతనంగా ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్‌గా నియమితులైన డాక్టర్ హర్షను యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి రాజ మోహన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలామణి, సిడిసి డీన్ డాక్టర్ జి.సోమ శేఖర, సోషల్ వర్క్ విభాగం హెచ్.ఓ.డి. డాక్టర్ పిల్లి.వెంకట రావు, ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్.శ్రీనివాస్, బోధన,బోధనేతర సిబ్బంది హృదయ పూర్వకంగా అభినందించారు.

# ఎంపీ మాగుంట పర్యటన వివరాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి పర్యటన వివరాలు ఆయన కార్యాలయం మంగళవారం తెలిపింది. ఈ నెల11వ తేదీ ఉదయం 08గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 11గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 7గంటలకు ఒంగోలులో గాంధీ రోడ్డులో ఇందిరాగాంధి బొమ్మ దగ్గర స్వర్ణ కారుల అసోసియేషన్ వారు, గాంధి రోడ్డులో రాముల వారి గుడి దగ్గర గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ వారు, కోర్టు సెంటర్ లో కార్పోరేటర్ టి. రవితేజ (కిట్టు), రాజా పానగల్ రోడ్డులో శ్రీ తూము సుబ్బారావు గారు మరియు కొణిజేడు బస్సు స్టాండులో దండె అనిల్ నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొంటారు. సాయంత్రం 8.30 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

# సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఖాతాదారుల సమావేశం



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, సెప్టెంబర్ 10)
వరదయ్యపాలెం మండలం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ శాఖ నందు జరిగిన ఖాతాదారుల సమావేశంలో రీజనల్ మేనేజర్ పట్నాయక్ మాట్లాడుతూ తమ బ్యాంక్ జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో అభివృద్ధి పథంలో నడుస్తుందని,బ్యాంక్ వివిధ రకములైన సౌకర్యాలను వివరించడం జరిగింది. త్వరలో తన లాకర్ సౌకర్యం పునః ప్రారంభిస్తామని మేనేజర్ వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవలసిందిగా సూచించారు. ఖాతాదారులు తమ యొక్క సూచనలు సలహాలు అందిస్తూ బ్యాంక్ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందివ్వగలమని తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్డ్ చీఫ్ మేనేజర్ బొప్పన మోహనమురలి, రిటైర్డ్ మేనేజర్ బొప్పన రమేష్ తో పాటు మేనేజర్ మీనా, ఆఫీసర్లు గోపి, పవన్, క్యాషియర్ సింధూర, చిన్నపాండూర్ మేనేజర్ అహ్మద్ వలి, ఇతర సిబ్బంది, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

# లంబోదర్ సెంటర్లో ఘనంగా ఉట్టి మహోత్సవం

## హాజరైన వేలాది మంది భక్తులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 10)
నెల్లూరు పట్టణంలో కన్ను వెనుకనే రీతిలో ఈ సంవత్సరం వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అన్నమయ్య సర్కిల్ లంబాడి నగర్ లో వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని అత్యంత ఆకర్షణీయ రీతిలో ఈ విగ్రహం ఏర్పాటు చేయటం పట్ల భక్తులు వేలాదిమంది లంబోది సెంటర్ వద్దకు వచ్చి వినాయకుడిని చూడడం విశేషం. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉట్టి మహోత్సవం జరిగింది. ఈ ఉట్టి మహోత్సవానికి వేలాదిమంది ప్రజల హాజరైనారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ పట్టణంలో ఎవరు చేయలేనంత విధిగా అన్నమయ్య సర్కిల్ వద్ద ఈ విగ్రహాన్ని మండపాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో రాబోయే రోజుల్లో కూడా ఇదే తరహాలో మరింత ప్రోత్సాహంతో ఈ వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. బుధవారం వినాయకుని నిమజ్జనం కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు హాజరుకావాలని నిర్వాహకులు కోరారు

# కరకట్టల తవ్వకాల పై సీఎం సీరియస్

## - సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశం
## - కరకట్టల పరిశీలనకు కదిలిన యంత్రాంగం





(షణ్ముఖ వెలుగు, చీరాల, సెప్టెంబర్ 10)
మండలం పరిధిలోని ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కరకట్టలపై అక్రమ తవ్వకాలు జరుగుతున్న విషయమై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్ లకు జర్నలిస్ట్ యన్.నాగార్జున రెడ్డి ఈ మెయిల్ ద్వారా చేసిన ఫిర్యాదుపై జిల్లా ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. గత రెండు రోజులుగా రెవిన్యూ మైనింగ్ సబ్ అధికారులు ఈపురుపాలెం స్ట్రైట్ కట్టు కరకట్టలు తవ్వకాలు జరుగుతున్న విషయాన్ని నిర్ధారించి జిల్లా కలెక్టర్‌కు ప్రాథమిక నివేదిక అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించడంతో బాపట్ల జిల్లా కలెక్టర్ సమగ్రంగా దర్యాప్తు చేసి పూర్తి నివేదిక ఇవ్వాలని చీరాల ఆర్డిఓని ఆదేశించారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ మీద ఇప్పటివరకు జరిగిన అక్రమ ఇసుక తవ్వకాలు జరిగిన ప్రదేశాలను చీరాల ఆర్డీవో, చీరాల తహసీల్దార్, సెబ్ సిఐ, రూరల్ సీఐ, ఇరిగేషన్ జేఈ, డ్రైనేజీ జేఈ, మండల పరిషత్తు ఏవో మరియు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖల ప్రభుత్వాధికారులతో సంయుక్తంగా విచారణ జరిపి ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిని గుర్తించి సమగ్రంగా నివేదిక రూపొందించాలని ఆర్డీవో రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. ఏ మేరకు ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడినది, ఎవరెవరు అక్రమ తవ్వకాలు జరిపారు అనే విషయాలపై పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి జిల్లా కలెక్టర్ కు సమగ్ర నివేదిక సమర్పించనున్నట్లు తెలుస్తోంది. చీరాల నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా గత 15 సంవత్సరములుగా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అడ్డగోలుగా కరకట్టలు స్మశానాలు రైతుల భూములు ధ్వంసం చేసి ఇసకాసురులు దోపిడీకి పాల్పడిన విషయం నియోజకవర్గంలోని ప్రజలందరికీ తెలిసిందే. ఇప్పటికైనా ప్రభుత్వం ఇసుక అక్రమ త్రవ్వకాలపై రవాణాదారులపై కొరడా జులిపించి కేసులు నమోదు చేసి జరిగిన నష్టాన్ని రికవరీ చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# పీఎం శ్రీ జవహర్ నవోదయలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు

అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు
దాక్టర్ల బృందానికి ధన్యవాదాలు
ప్రిన్సిపల్ ఇంచార్జి పి శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, సెప్టెంబర్ 10)
జిల్లాలోని మర్రిపాడు మండలం కృష్ణాపురంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. మర్రిపాడు మండల ప్రాథమిక వైద్యశాల అధికారి డాక్టర్ ఏ గోపీనాథ్ కృష్ణాపురం మండల ప్రాథమిక వైద్య శాఖ అధికారి డాక్టర్ వంశీ సంక్రమిత రోగ నివారణ డాక్టర్ భాస్కర్‌ల బృందం నిర్వహించిన ఈ ఆరోగ్య శిబిరంలో విద్యార్థులకు అనేక విషయాల పట్ల అవగాహనను కల్పించారు. చేతులను శుభ్రంగా ఎలా ఉంచుకోవాలో పరిశుభ్రత పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వ్యక్తి సమగ్ర ఎదుగుదలకు ఎలాంటి సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి అనే మొదలగు అంశాలపై అవగాహన సదస్సును నిర్వహిస్తూ హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ప్రస్తుత వర్షాకాల సమయంలో అధికంగా వ్యాపించే సంక్రమిత రోగాలు ఇతరులకు ఎలా వ్యాపిస్తాయి వాటిని దగ్గరకు రానీకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన అనేక సందేహాలను ప్రస్తుత సమాజంలో ఉన్న అనేక అపోహాలను వైద్యుల బృందం తొలగించారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఇంచార్జి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఆరోగ్య శిబిరం విద్యార్థులకు విద్యాలయ సిబ్బందికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేస్తూ వైద్యుల బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఆరోగ్య శిబిరంలో విద్యాలయ స్టాఫ్ నర్స్ ఇసాబెల్ల బెంజిమాన్, విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ యోచన కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి

కార్మిక, రైతు సంఘాల ధర్నా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ ఎదురు సాగర్ సెంటర్‌లో మంగళవారం ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటు పరం కానివ్వమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్యాక్టరీని సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కావాలని గనులు కేటాయించటం లేదన్నారు. గత 6 మాసాలనుండి కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు చెల్లించటంలేదన్నారు.విశాఖ ఉక్కు -ఆంధ్రుల హక్కు నినాదం తో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమం లో రైతుసంఘం నాయకులు పమిడి వెంకట్రావు,షేక్ మాబు, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, వి.బాలకోటయ్య, జయంతి బాబు ,కె.వీరారెడ్డి ,రైతుకూలీ సంఘం నాయకులు లలిత కుమారి, సిఐటియు నాయకులు టి.మహేష్ తంబి శ్రీనివాసులు ,జి.రమేష్, యం.అయ్యపరెడ్డి ,కల్పన ,ఏఐటీయూసీ నాయకులు సర్ధార్ ,సలార్ ,ఐయఫ్ టియు నాయకులు ఆర్.మోహన్ ,నాగరాజు ,రాజశేఖర్ ,ఏఐయఫ్.టియు న్యూ నాయకులు యం.యస్.సాయి ,సిఐటియు నగర మాజీ అధ్యక్షు లు దామా శ్రీనివాసులు ,యు.ఆదిలక్ష్మి ,బంకాసుబ్బారావు ,టి.రాము ,శ్రీకాంత్, పిడిఎస్యు రాజశేఖర్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.




# కేసుల పరిష్కారానికి కక్షిదారులు సహకరించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
ఇరు వర్గాల ఆమోదంతో కేసుల పరిష్కారానికి కక్షిదారులందరూ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి అన్నారు. సెప్టెంబర్ 14వ తేదీ దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని కేసుల పరిష్కరించుకోవచ్చుని తెలిపారు. ఈ సందర్భంగా రాజీ పడదగిన అన్ని క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా పరిహారపు చెల్లింపు కేసులు, చెక్ బౌన్స్ కేసులు, వివాహ సంబంధ వ్యాజ్యాలు మరియు అన్ని రకాల సివిల్ కేసులు ఇరువురి యొక్క ఆమోదంతో పరిష్కరించబడతాయని ఈ అవకాశాన్ని న్యాయస్థానాలలో పెండింగ్ కేసుల్లో ఉన్నవారు ఉపయోగించుకొని వ్యాజ్యాలను పరిష్కరించుకోవాలని అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించుకున్న కేసులలో తీర్పు అంతిమ తీర్పు అన్నారు. కోర్టులలో చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి పొందవచ్చునని తెలియజేశారు. ప్రీ సిట్టింగ్ రూపంలో ఇరు వర్గాల ఆమోదంతో ముందస్తుగా వ్యాజ్యాలు పరిష్కారానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంబంధిత న్యాయవాదులు మరియు మీడియేషన్ న్యాయవాదులు సహకరిస్తారని తెలిపారు. అదేవిధంగా పోలీస్ అధికారులు ప్రభుత్వ అధికారులు న్యాయవాదులు ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి సహకరించాలని అన్నారు.

# వినాయకుడికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కురుగొండ్ల





(షణ్ముఖ వెలుగు, వెంకటగిరి, సెప్టెంబర్ 10)
వెంకటగిరి పట్టణంలోని వినాయక చవితి పండుగ సందర్భంగా పట్టణంలోని 15వ వార్డు లోని తొలిమిట్ట వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహముల వద్ద వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట వెంకటగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గణేశ్ పూజల్లో వైసీపీ జిల్లా అధ్యక్షుడు జంకే వెంకటరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 10)
మార్కాపురం పట్టణంలోని పలు వినాయకుని మండపాలను వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రథం బజార్లోని గణనాథుడి వద్ద స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు కమిటీ సభ్యులు వెంకటరెడ్డికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు వెంటనే చెల్లించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన మొదటి అర్ధ సంవత్సరము తేది.30.09.2024తో ముగియుచున్నందున ఒంగోలు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తిపన్నులు, ఖాళీ స్థలం పన్నులు, మంచినీటి కుళాయి పన్నులు వెంటనే చెల్లించవలసినదిగా కోరడమైనది. పన్ను బకాయిలు చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీచేసి వారి ఇంటి మంచినీటి కుళాయి తొలగించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది. కావున నగర ప్రజలు మీరు చెల్లించవలసిన పన్నులు వెంటనే చెల్లించి ఒంగోలు నగర అభివృధిలో బాగస్వాములు కావలసినదిగా కోరడమైనది. ముందుగానే పన్నులు చెల్లించిన వారికి నగరపాలక సంస్థ తరపున ధన్యవాదాలు తెలిపారు.

# ఇళ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

ఎంపీడీవో విజయ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 10)
మండలంలోని కరేడు గ్రామ పంచాయితీ పరిధిలోని పేదలందరికి ఇల్లు కాలనీలు ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు పూర్తి చేయని ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులతో మండల ప్రజాపరిషత్ అధికారిణి ఎన్ విజయ గ్రామ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. వారినీ త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చెయ్యాల్సిందిగా ఇల్లు నిర్మాణ లబ్ధిదారులకు దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, ఏపీవో వెంకటేశ్వర్లు, సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు సచివాలయ సర్వేలు పాల్గొన్నారు.

# కాకర్లను ఆకస్మిక తనిఖీ చేసిన చంద్రమౌళేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, సెప్టెంబర్ 10)**

మద్రిపూడి మండలంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాకర్లను మంగళవారం కనిగిరి డిప్యూటీ ఈవో ఏ చంద్రమౌళేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని తరగతులు తిరిగి విద్యార్థులు నోట్స్‌లను తనిఖీ చేశారు. విద్యార్థిని, విద్యార్థుల నుంచి ప్రశ్నలకు జవాబులు రాబట్టారు. అనంతరం పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు , ఉపాధ్యాయులకు తగు సూచనలు సూచించారు. పాఠాలు చెప్పే ప్లాన్స్, డైరీలు చూసి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ముదిరాజుల ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, సెప్టెంబర్ 10)**

మండల కేంద్రంలో ముదిరాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం వినాయకుని విగ్రహం డబ్బులతో అలంకరించడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది భక్తులు అనేకమంది వినాయకమయ్యని దర్శించి పూజలు చేసి తమ కోరికలు తీర్చమని వేడుకున్నారు. పిల్లలు పెద్దలు సాంప్రదాయమైన దుస్తులు ధరించి పూజలలో పాల్గొన్నారు. రేపు వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయనున్నట్లు విగ్రహం కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# డీసీఏవోకు పరామర్శ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**

కలెక్టర్ ఆఫీసులో డీసీఏవోగా పనిచేస్తున్న రాజశేఖర్ అనే ఆఫీసర్ మొన్న ఆదివారం కలెక్టరేట్‌లో విధులు పూర్తయిన తర్వాత ఇంటికి వెళుతున్న సమయంలో స్థానిక అంబేద్కర్ భవనం దగ్గర దారి కాచి కొంత మంది దుండగలు రాజశేఖర్ మీద దాడి చేశారు. ఆ ఘటనలో ఒంగోలు రిమ్స్‌లో వైద్యం అందుకుంటున్న ఆయనను విద్యుత్‌శాఖ ఎస్‌ఈ కెవిజి సత్యనారాయణ, ఒంగోలు ఏడీ పాండురంగరావు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గునిపూడి భాస్కర్, రాష్ట్ర వాసవి సేవాదళ్ అధ్యక్షులు మోదుకూరి శ్రీనివాసరావు (పెనుగొండ శ్రీను), తదితరలు కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి శిక్షించాలని కోరారు.

# కమిషనర్‌ను సత్కరించిన టిడిపి నేతలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 10)**

నూతనంగా పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి శ్రీనివాసులును మంగళవారం స్థానిక టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ వార్డు సభ్యులు, పొదిలి నగర పంచాయతీ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున, మాజీ ఎంపిటిసి సభ్యులు నరసింహారావు, యువ నాయకుడు షేక్ మొహమ్మద్‌లు కలిసి కమిషనర్‌కు శాలువా కప్పి పూల దండ వేసి శుభాకాంక్షలు తెలిపారు. నగర పంచాయతీలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.

# సోమిరెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితులకు భారీ సాయం











**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 10)**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఇటీవల ఆంధ్ర రాష్ట్రంలోని ముఖ్యంగా విజయవాడ పట్టణంలో వరదల కారణంగా మునిగిపోయిన వరద బాధితులకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయన ఆధ్వర్యంలో వరద బాధితులు లను ఆదుకునేందుకు భారీ సాయం అందజేశారు. ఇటీవల కురిసిన ప్రతి భారీ వర్షాలతో విజయవాడ పట్టణం మొత్తం మునిగిపోయిన విషయం పాఠకులకు విధితమే. అందులో భాగంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చొరవ తీసుకొని వరద బాధితుల కోసం తన నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలను కలిసి భారీ సహాయం సీఎం చంద్రబాబు నాయుడుకి అందజేశారు. జెమిని ఎడిబల్ ఆయిల్స్ అండ్ ఫ్యాట్స్ కంపెనీ రెండు కోట్ల విరాళం, ఎఫ్ ఈ ఎల్ పవర్ ప్రాజెక్ట్ 50 కోట్లు, పలు ప్రాజెక్టు ప్రతినిధులు 40 లక్షలు విరాళం ప్రకటించారు. భారీ నుంచి అతి భారీ వర్షాలకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చొరవ తీసుకొని విరాళాలు ఇప్పించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన్ను అభినందించారు. ఆయన చేసిన సహాయం భవిష్యత్తులో మరో లేదని చంద్రబాబు ఒక ప్రకటనలు అభినందించడం విశేషం

# గణేష్ ఉత్సవాలలో భాగంగా ఆకుపాటి ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమం

## - విఘ్నేశ్వర మండపానికి రూ.50116 విరాళం - దాత గాడి మహేంద్ర





**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 10)**

పామూరు పట్టణంలోని అంకాలమ్మవీది ఆకుపాటి రమణయ్య నివాసం వద్ద వెలసి ఉన్న గణేష్ మండపం దగ్గర మంగళవారం నాడు గణేష్ ఉత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అధికారులందరూ కలిసి అభివృద్ధి చేయాలి

## ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ

**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, సెప్టెంబర్ 10)**

సూళ్లూరుపేట రూరల్ పంచాయతీలలో త్రాగునీటి, సీసీ రోడ్స్ సిసి డ్రెయిన్స్, ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ మండల పరిషత్ సాధారణ సమావేశం మండల పరిషేత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావడం జరిగినది. కార్యక్రమం లో సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయ శ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రమణ్యం హాజరై మండలం లోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మొదటి సమావేశం కనుక అందరూ అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. అలాగే నియోజక వర్గం అభివృద్ధి కొసరం అందరం ఒకరినొకరం కలిసి పనిచేయాలని అభివృద్ధి సాధించాలని తెలిపారు. ప్రస్తుతం తాగునీరు అధికంగా ఇబ్బంది ఉన్న విషయాలను తెలియజేయాలని, అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలకు భవనాలు లేని వాటిని గుర్తించాలని వాటి వివరాలు తెలియ చేయండి అని వారు తెలియజేసారు కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు అల్లూరు అనీల్ రెడ్డి ఎంపిడిఓ ప్రమీలరాణి, అన్ని శాఖల అధికారులు సర్పంచ్‌లు నాయకులు హాజరయ్యారు.





# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పును పునః పరిశీలించి రద్దు చేయాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)**



ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః పరిశీలించి రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 14నమాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సభకు సంబంధించిన లితోను తేది 10న దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు అంబేద్కర్ ఆశయ సమాజ్ జాతీయ అధ్యక్షులు దండేల.కృష్ణ , చీమకుర్తి జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు , మాలమహా సభ రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం వారు సంయుక్తంగా మాట్లాడుతూ..ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లుపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రద్దు చేసే వరకు మాల ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తూ,ఉద్యమాలకు అండగా ఉండి అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని అన్నారు. అదేవిధంగా సెప్టెంబరు 22వ తేదీన ఒంగోలు అంబేద్కర్ ఆడిటోరియంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన కందుల విగ్నేష్‌రెడ్డి







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 10)**

పొదిలి పట్టణంలోని రథం రోడ్డులో గల గద్దల గుంట వీధి ప్రజలు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి మంగళవారం రాత్రి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప కమిటీ సభ్యులు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన స్వయంగా వడ్డించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు ముని శ్రీనివాసులు, మండప కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణనను అడ్డుకుంటుంది

## బీసీ కుల గణన జరగాల్సిందే రౌండ్ టేబుల్ సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బక్కాపరంజ్యోతి డిమాండ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
దేశంలో బీసీ కుల గణన జరగకుండా బిజెపి ప్రభుత్వం బీసీల రాజ్యాధికారాన్ని అడ్డుకుంటుందని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతి అన్నారు. ఒంగోలులోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన బీసీ కుల గణన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశవాపితంగా అత్యధికంగా ఉన్న బీసీల కుల గణన జరపకుండా వారి హక్కుల తో పాటు రాజ్యాధికారాన్ని అడ్డుకుంటుందని పేర్కొన్నారు. బీసీ కులగణన జరగకుండా అడ్డుకుంటూ మరోవైపు మతోన్మాదం పేరుతో కులాల మధ్య చిచ్చు పెడుతుందని పేర్కొన్నారు. బీసీ కుల గణన జరిపేంత వరకు ఉద్యమిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలలో బీసీ కుల గణన సదస్సులు నిర్వహిస్తామని అందులో బీసీ కులాల నాయకులను భాగం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఇన్చార్జి,రాష్ట్ర కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, బొట్ల సుబ్బారావు కార్పొరేటర్ అంగిరేకుల గురవయ్య, మట్టే రాఘవరావు దళిత హక్కుల పరిరక్షణ వేదిక జాతీయ నాయకులు కరవాది సుబ్బారావు,కోటి యాదవ్ ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆవుల యజమానులు ఫైన్ కట్టి తీసుకువెళ్లాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
నగరంలో ఆవులు రోడ్లపై కొచ్చి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నాయంటూ ఫిర్యాదులు అందిన సందర్భంగా కమీషనర్ కె. వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బుఖది రోడ్ల పైనున్న 52 ఆవులను సంతపేటలోని బందుల దొడ్డికి తరలించారు. ఆవులకు సంబంధించి యజమానులు ఎవరైనా ఉన్నచో వెయ్యి రూపాయలు ఫైన్ కట్టి బందుల దొడ్డి నుంచి తీసుకొని వెళ్లగలరని తెలిపారు. ఆవుల యజమానులు ఎవరు కూడా తమరి యొక్క ఆవులను రోడ్ల మీదకు రాకుండా చూసుకోవాలని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తోటి పాటు ట్రాఫిక్ సిఐ పాండురంగారావు , శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య, టిపిఓ సాంబశివరావు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తండ్రికి తోడుగా తామున్నామంటూ మంత్రి నారాయణ కుమార్తెలు విరాళం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 10)
తామేము తక్కువ కాదంటూ తన తండ్రి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కష్టపడుతుంటే, దానికి తోడు అహర్నిశలు కష్టపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న సేవలు చూడలేక తమ వంతు సహకారంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కుమార్తెలు సింధూర, సరన్ని రూ. 2.50 కోట్లు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ విరాలం ఇవ్వటం జిల్లా ప్రజల్లోనే గాక, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీరిద్దరిని ప్రత్యేకంగా అభినందించారు.



## టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసానికి శుభాకాంక్షల వెల్లువ








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 10)
టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ జన్మదిన సందర్భంగా ఆయనను తన కార్యాలయంలో పలువురు టీడీపీ నేతలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పొదిలి పట్టణం నుంచి అధికంగా ఆయనను కలిసి పూల బొకేలు అందజేసి కేక్ కట్ చేయించి తినిపించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ స్వర్ణ గీత, న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్‌భాష, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల వెంకటేష్ యాదవ్, నాయకులు తానికొండ వెంకట్రావు, సోమయ్య, తలమల్ల వెంకట్రావు, ముని శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరిలో ఆర్మీ సైకిల్ యాత్ర

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 10)
టెరిటోరియల్ ఆర్మీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్మీ సైకిల్ యాత్ర చేపడుతున్నారు. కశ్మీర్ లోని సియాచిన్ నుంచి అండ మాన్ నికోబార్ దీవుల్లోని ఇందిరా పాయింట్ వరకు చేపడుతున్న సైకిల్ యాత్ర కనిగిరి కి చేరుకున్న సందర్భంగా సైకిల్ యాత్ర అమరావతి గ్రౌండ్స్ నుంచి సైకిళ్ళపై జాతీయ జండాలు చేతబట్టి ర్యాలీగా కూటమి శ్రేణులతో కలసి ప్రభుత్వ హై స్కూల్ ప్రాంగణంకు చేరుకున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. చర్చి సెంటర్ నుంచి జూనియర్ కాలేజ్ వరకు విద్యార్థులు 400 అడుగుల భారీ జాతీయ జండాతో ఘన స్వాగతం పలికారు. ప్రజలు, దేశభద్రతే లక్ష్యంగా ఆర్మీ కృషి చేస్తుందని విద్యార్థులకు ఆర్మీ మేజర్లు అవగాహన పరచారు. ఇప్పటి వరకు కనిగిరికి యాత్ర 3269 కిలోమీటర్లు వరకు సాగిందిమొత్తం యాత్ర 5,500 కి.మీ మేర చేపట్టనున్నారు. ఈ యాత్రలో మేజర్లు, సిపాయిలు, కనిగిరి స్టూడెంట్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు





## వరద సహాయ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జనార్ధన్




(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 10)
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు విజయవాడలో వరద ముంపుకు గురైన 5వ డివిజన్ లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, డివిజన్‌లో వరద సహాయ కార్యక్రమాలు గురించి స్టానిక ప్రజలతో మాట్లాడటం జరిగింది. డివిజన్‌లో జరుగుతున్న ఇళ్ల క్లీనింగ్ గురించి మరియు బాధితులకు అందజేస్తున్న నిత్యవసర సరుకులు పంపిణి పర్యవేక్షించడం జరిగినది..ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ మరో రెండు రోజులు మీకు అందుబాటులో వుంటాను అన్ని, మీకు ఏటువంటి సహాయం కావాలి అన్న నాకు తెలియపరచండి అన్ని భాదితులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా హాస్పిటల్స్ కోఆర్డినేటర్‌ని కలిసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 10)
ప్రకాశం జిల్లా హాస్పిటల్స్ కోఆర్డినేటర్ శేషు కుమార్ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన నిమిత్తం విచ్చేయగా మంగళవారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాదపూర్వకముగా కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొని ఉన్న సమస్యలు, ఇబ్బందులు వారి దృష్టికి తీసుకుని వెళ్లారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్యంగా చాలా కాలం నుంచి ఇన్ పేషెంట్స్ కు డైట్ ఇవ్వడం లేదని అలాగే వైద్యుల కొరత చాలా ఎక్కువగా ఉందని కనిగిరి లాంటి వెనుకబడిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా వైద్యులను త్వరగా నియమిస్తే తప్పకుండా ఈ యొక్క ప్రభుత్వ ఆసుపత్రి చాలా అభివృద్ధి అవుతుందని ఈ ప్రాంత పేద ప్రజలకు ఈ ఆసుపత్రి ఆరోగ్య పరంగా ఒక వరమని అయన తెలిపారు. కోఆర్డినేటర్ తో పాటు చీమకుర్తి హాస్పిటల్ సూపరింటిండెంట్ వేణుగోపాల్ రెడ్డి కనిగిరి వైద్యులు వెంకటసుబ్బయ్య, చంద్రేష్, కిరణ్మయి, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సాయం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 10)
నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కలిసి విజయవాడ వరద బాధితులకు అండగా 20వ డివిజన్ ఇస్కాన్ సిటీకి చెందిన పమ్మిడి శ్రీనివాసులు, వారి కుమారులు మోహిత్ ఈశ్వర్ , చరిత్ బాబు లక్ష రూపాయలు, నెల్లూరు హొటల్ అసోసియేషన్ వారు లక్ష ఐదు వందలు రూపాయిలు, నెల్లూరు రూరల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారు లక్ష రూపాయలు, మొత్తం రూ. 3,00,500ల చెక్కులను వారి తరఫున అందజేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com